# ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 30 మే, 2024, పేజీలు 07






## ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

2లో



## జూన్ 6లోగా విద్యార్థినీ,విద్యార్థుల ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ పూర్తి కావాలి

❖ జిల్లాలో 67,178 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ ❖ ప్రతిరోజు టార్గెట్ పెట్టుకొని దుస్తులను కుట్టించాలి ❖ దుస్తుల తయారీలో నాణ్యతలో రాజీ పడొద్దు

❖ జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

2లో





## విత్తనాలను ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 మే సూర్య మేజర్ న్యూస్**

విత్తనాల డీలర్లు, దళారులు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో గల హసన్ ఫెర్టిలైజర్, శ్రీనివాస్ ఫెర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మిక



తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలు, ధరల పట్టికలను పరిశీలించారు. ఆయా దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను విత్తన ధరలపై అడిగి తెలుసుకున్నారు. విత్తనాల బ్యాగులను, రశీదులను పరిశీలించారు. రైతులు విత్తనాలు నాటిన తరువాత ఆ బ్యాగులను, రశీదులను భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి క్రిష్ణారెడ్డి, ఆసిఫాబాద్ ఇంఛార్జి మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల తయారీనీ వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్,మే 29, సూర్య మేజర్ న్యూస్**

ఏకరూప దుస్తుల తయారినీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మంజులాపూర్‌లో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్థులు తయారు చేస్తున్న టైలరింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ అత్యంత నాణ్యవంతంగా చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను సిద్ధం చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికిముందే విద్యార్థులకు దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు తయారైన,తయారు కావాల్సిన వాటి వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తరువాయి3లో

## రాయితీల కోసం నిరీక్షణ




**సాంకేతిక కారణాలతో గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీకి పలువురు దూరం - ఎన్నికల కోడ్ కారణంగా దరఖాస్తులు స్వీకరించని అధికారులు - మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటే తిప్పలు - ఆందోళనలో ఆశావహులు**

**బోథ్,మే29,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియకు ముందే పలు పథకాలను అమలు చేసినా సాంకేతిక కారణాల వల్ల కొంత మందికే లబ్ది చేకూరింది. ఇప్పటి వరకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పొందనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఎన్నికల కోడ్ కారణంగా దరఖాస్తులను స్వీకరించడానికి అధికారులు ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలోని అతి తక్కువ మంది వినియోగదారులకు మాత్రమే జీరో బిల్లులు అందుతున్నాయి. మిగిలిన వారికి జీరో విద్యుత్ బిల్లులు అందాలంటే దరఖాస్తులను మరోసారి పరిశీలించాల్సి ఉంది. ఎలక్షన్ కోడ్ కారణంగా సంక్షేమ పథకాలు అందించడంలో జాప్యం ఏర్పడిందని ప్రభుత్వం చెబుతున్నా. పోలింగ్ ప్రక్రియ ముగిసిపోవడంతో రాయితీ పథకాలపై పునః సమీక్ష చేసి ఎన్నికల కమిషన్ అనుమతితో అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

### అందని 'మహాలక్ష్మి'

మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణి బ్యాంకు ఖాతాలో రూ. 2,500 చొప్పున అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తుల స్వీకరణే తప్ప ఒక్కరికీ సాయం అందించలేదు, ఆసరా పింఛన్లు పొందనివారు మహాలక్ష్మి పథకం కింద అర్హత సాధిస్తామనే ధీమాతో ఉన్నారు.

### సంక్షేమ పథకాలను అందించాలి

**- గిరిజన లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్**



సంక్షేమ పథకాలను అందించేందుఉక రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలి. సంక్షేమ పథకాల కోసం పేద, మధ్య తరగ తి కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి సంక్షేమ పథ కాలను అర్హులకు అందించాలి

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,మే 29, సూర్య మేజర్ న్యూస్ :**
లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి.చంద్రకళతో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు,సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి(ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 13న జరిగిన పోలింగ్కు సంబంధిత జూన్ 4వ తేదీన జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో జరిగిన ప్రతి అంశం భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించవలసి ఉంటుందని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోనికి సరైన అనుమతి లేని వారిని, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి వారికి జారీ చేసిన అనుమతి పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని,జూన్ 4వ తేదీన ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఉదయం 7.30 గం.ల లోపు అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తెలిపారు. లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అయిన వెంటనే 17సి ప్రకారం కంట్రోల్ యూనిట్ పోలైన ఓట్లను సరి చూసుకోవాలని, సరిగా లేనట్లయితే సహాయ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లెక్కింపు సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థికి సంబంధించి కౌంటింగ్ ఏజెంట్ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు. వి.వి. ప్యాట్ కౌంటింగ్ బూత్లో ఏదైనా 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి లెక్కింపు జరుగుతుందని తెలిపారు. లెక్కింపు సమయంలో వెలువరించే ఫలితాల వివరాలను సూక్ష్మ పరిశీలకులు, పర్యవేక్షకులు ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా నమోదు చేసుకోవాలని, కౌంటింగ్ సమయంలో క్రమశిక్షణ పాటించాలని తెలిపారు. జూన్ 3న 2వ విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు హాజరయ్యే ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఓ. ఆర్.ఎస్., వైద్య సిబ్బంది,అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్,కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ఇతరత్రా ప్రతి అంశంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రం వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతి అంశాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జూన్6లోగా విద్యార్థిని,విద్యార్థులకు
## యూనిఫాంల స్టిచ్చింగ్ పూర్తి కావాలి
- జిల్లా పాలనాధికారి రాజర్షిషా





విద్యార్థిని, విద్యార్థులకు సంబంధిత పాఠశాలల్లో తీసుకున్న కొలతల ఆధారంగా యూనిఫాంల స్టిచ్చింగ్ జూన్ 6 లోగా పూర్తిచేయాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు.బుధవారం తన ఛాంబర్లో డిఆర్డిఓ.అధికారులతో వసతి గృహాల,ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్ పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టుటకు డిఆర్డిఓ. ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు పని అప్పగించడం జరిగిందన్నారు.జిల్లాలోని 1142 పాఠశాలల్లోని మొత్తం 67,178 ( 32238 బాలురు, 34940 బాలికలు) విద్యార్థినీ విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా ఏకరూప దుస్తుల కుట్టు పని రేపటి నుండి మొదలు పెట్టి జూన్ 6లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతిరోజు టార్గెట్ పెట్టుకోవాలని, ఈ పనులను పర్యవేక్షించాలన్నారు. దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రణిత, డిఆర్డిఓ. సాయన్న ,శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి

**జైనూర్ ,మే 29, సూర్య మేజర్ న్యూస్**
జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేస్రం లక్ష్మణ్ బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. మంగళవారం బీపీ, గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

**నిర్మల్,మే 28, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీగిరి క్షేత్రం శ్రీ వల్లి దేవత సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పాల కావడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలతో అలంకరించారు. అనంతరం భక్తులు స్వామివారికి పాల కావడి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



### పర్యావరణ పరిరక్షణకు
## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నేరడిగొండ ,మే 29 ,సూర్య మేజర్ న్యూస్**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నేరడిగొండ ఎంపీడీవో రాజ్వీర్ అన్నారు. నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామ శివారం బుద్దికొండ,గ్రామానికి వెళ్ళే మార్గంలో ఉన్న చెట్ల అడుగు భాగం నుంచి గంగా సింగ్ అనే రైతు మట్టిని తొలగించి చెట్లకు నష్టం కల్గిస్తున్నాడని,విషయం తెల్సుకున్న ఎంపీడీవో బుధవారం అట్టి ప్రదేశాన్నిసందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల అడుగు భాగం నుంచి తీసినమట్టినియధావిధిగా పుద్చాలని గంగాసింగ్కు సూచించారు.లేని పక్షంలో హరిత హారం చట్టం కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వారం రోజుల్లో, తొలగించిన మట్టిని వేస్తానని మాట ఇచ్చారన్నారని,ఆయన తెలిపారు.మొక్కలకు కానీ చెట్లకు నష్టం వాటిల్లేవిధంగా పనులు చేయకూడదని ఎంపిడివో హితవు పలికారు. పర్యావరణ సమతుల్యత కోసం చెట్లే, ఆధారమని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, ఉపాధి హామీ సమన్వయ కర్త నర్సయ్య,రైతులు మోహన్,తదితరులు ఉన్నారు.



## పెద్ద కర్మ ( తేరివి) కార్యక్రమంలో గజానంద్ నాయక్

**జైనూర్ ,మే 29 ,సూర్య మేజర్ న్యూస్**
నార్నూర్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ జాలం సింగ్ యొక్క పెద్ద కర్మ ( తేరివి) కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్,పిఏసిఎస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, యశ్వంత్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, డైరెక్టర్ కాంతారావు దుర్గే, శివాజీ పటేల్,రాథోడ్ దత్తారం, ప్రకాష్,అశోక్, స్వరూప్ జీ, కైలాస్ భారత్ పవార్,దిగంబర్ ఆడే, అనిల్ నాయక్,వసంత్ ఆడే,బాలాజీ జాదవ్, బిక్కు రాథోడ్, ఫకీరా నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయక్, కారోబారి, దావు లు పాల్గొన్నారు.



## ఏకరూప దుస్తుల తయారినీ

# వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మొదటి పేజీ తరువాయి...

**అమ్మ ఆదర్శపాఠశాల పనులు**

**జూన్ 5వ తేదీ లోపు పూర్తి చేయాలి**

అనంతరం సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు జూన్ 5వ తేదీ లోపు పూర్తి చేయాలని



అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్ పనుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పనులన్ని పారదర్శకంగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన సామాగ్రి, పూర్తి చేసిన పనులకు సంబంధించిన వివరాలను పకడ్బందీగా రిజిసస్టార్ లలో నమోదు చేయాలన్నారు. పనులకు నాణ్యవంతమైన వస్తువులను ఉపయోగించాలని, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, నీటిసరఫరా, విద్యుత్, త్రాగు నీటి సౌకర్యాలు, స్లాబ్ ల మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, పెయింటింగ్ వంటి పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం సోన్ మండలం న్యూ వెల్మల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించి, నిర్ణిత గడువులోగా పాఠశాల మరమ్మత్తు పనులు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేసి పాఠశాలకు పెయింటింగ్ పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డీఈవో రవీందర్ రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజు, మేప్మా పీడీ సుభాష్, పంచాయితీ రాజ్ ఈఈ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు

**- నకిలీ విత్తనాలు అమితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలపాలి - లూజుగా ఉన్న సంచులలో విత్తనాలు కొనుగోలు చేయరాదు - వ్యవసాయ శాఖ అధికారి డి వందన**

**కాసిపేట,మే 29,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని చింత గూడ,పెద్దనపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి.వందన ఆధ్వర్యంలో విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని,కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని దానిని పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకావాలని,డీలర్లు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు.దళారుల దగ్గర నకిలీ విత్తనాలు తీసుకొని మోసపోవద్దని,ఎవరైనానకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ శాఖకు సమాచారం ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె.రమ్య,టి అంజలి,రైతులు పాల్గొన్నారు.



## ప్రేంసాగర్ రావు స్వలాభం కోసం బ్రిడ్జి నిర్మాణ స్థలం మార్పుకు ప్రయత్నం

### - బీజేపీ పట్టణ కమిటీ

**మంచిర్యాల టౌన్, మే 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల – అంతర్గం మధ్య గోదావరి పై గత ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలంలో వెంటనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల –



అంతర్గాం మధ్య బ్రిడ్జి నిర్మించాలి, ప్రజలు చేసిన పోరాటం అనంతరం గత ప్రభుత్వం 2018 ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల అంతర్గాం మధ్య గోదావరి పై బ్రిడ్జి నిర్మిస్తామని ప్రకటించి 125 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పి, అయిదు సంవత్సరాలు కాలయాపన చేసి తీరా మళ్ళీ 2023 ఎన్నికలకు 6 నెలల ముందు బ్రిడ్జి నిర్మాణానికి వ్యయం 165 కోట్లకు పెంచి, మట్టి పరీక్షలు నిర్వహించి తీరా బ్రిడ్జి పనులు నిలిపి వేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన స్వలాభం కోసం బ్రిడ్జి నిర్మాణ స్థలం గత ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలంలో కాకుండా వేరే ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రజలకు మంచిర్యాల ప్రాంతంలోనే బ్రిడ్జి నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుందని వెంటనే మంచిర్యాల – అంతర్గాం మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎమ్మెల్యే మొండివైఖరి ప్రదర్శించి బ్రిడ్జి నిర్మాణ స్థలం మారిస్తే బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ర లచ్చన్న,బొడ్డు రఘునందన్,సత్రం రమేష్, ముదాం మల్లేష్,జోగుల శ్రీదేవి,కంకణాలు సతీష్,ఆకుల సంతోష్,తుల మధుసూధన్,అవిడపు రాజబాబు,పచ్చ వెంకటేశ్వర్లు,రెడ్డిమళ్ళ అశోక్,అమిరిషెట్టి రాజు,పల్లి రాకేష్,మద్ది సుమన్,నాగుల రాజన్న,కొండవీటి తిరుమల,బుద్దరపు రాజమౌళి,కుర్ర చక్రి,బింగి సత్యనారయణ, బల్ల రవి,రావనవేని శ్రీనివాస్,మహేష్,నరేందర్,శివ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**గుడిహత్నూర్,మే29, మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ వద్ద బుధవారం ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ అద్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జిల్లా సైబర్ క్రైమ్ విభాగం అధికారి హసిబుల్లాహ మాట్లాడుతూ గ్రూపులలో లేదా వ్యక్తిగత నెంబర్ కు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దన్నారు ఇలా చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం అపరచితుల వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీధర్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి

**- బిఆర్ఎస్ 10 ఏళ్ళు అధికారంలో ఉండి రైతులకు ఎం చేసింది? - నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోండి - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్,29మే,సూర్య మేజర్ న్యూస్ :**

గతంలో 10ఏళ్ళ పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రైతుల సంక్షేమానికి ఎం చేసిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులపై లాఠీ ఛార్జి జరిగిందంటూ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఆ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలన్నారు. రైతులను నమ్మించి మోసం చేసి జైలుకు పంపింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు ఎరువులను అందజేస్తామని మోసం చేసిందని, రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. కేటీఆర్ ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రుణాన్ని మాఫీ చేస్తామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పోలిసు, వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నా నియోజకవర్గంలో ఎక్కడైన నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలి

**- చీఫ్ సెక్రటరీని కలిసిన బోథ్,అదిలాబాద్ ఎమ్మెల్యే లు**

**బోథ్ ,మే 29,మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని,బోథ్,అదిలాబాద్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్,పాయాల్ శంకర్ అన్నారు.బుధవారం హైదరాబాదులోనీ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని కలిసి అదిలాబాద్ జిల్లా పత్తి రైతుల సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే పత్తి విత్తనాలు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.యుద్ధ ప్రాతిపదికన విత్తనాలు సమకూర్చాలని వారు ఈ మేరకు డిమాండ్ చేశారు. రాశి 659 రకం విత్తనాలపై రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నందున యుద్ధపాదిక ప్రాతిపాదికన రెండు లక్షల 50 వేల విత్తనాల సంచులను వెంటనే పంపించి రైతుల సమస్యలు తీర్చాలని కోరారు. కల్తీ విత్తనాల వ్యాపారాన్ని పకడ్బందీగా అరికట్టి, మహారాష్ట్రకు విత్తనాలు తరలించకుండా, బ్లాక్ మార్కెట్ సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తి విత్తనాల సమస్యపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించిందని వెంటనే విత్తనాలు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యేలు తెలిపారు.



పాఠశాలల ప్రారంభంలోగా

# పనులు పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 మే సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ



పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను జిల్లా విద్యాధికారి అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి రోజు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు తమ పరిధిలో ప్రతి పాఠశాలను సందర్శించి పనుల పురోగతిపై పర్యవేక్షించాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రణాళిక ప్రకారంగా పనులు చేపట్టి 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతిరోజు నివేదిక అందించాలని, క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నజ్రుల్ నగర్ లో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తో కలిసి సందర్శించారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని, విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏకరూప దుస్తులను సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వారికి అవకాశం కల్పిస్తూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. దుస్తుల తయారీ పురోగతిపై ఏ.పి.ఎం.లు, సి.సి.లు ప్రతిరోజు పర్యవేక్షించాలని, రోజువారి లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు తయారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఇంజనీరింగ్ అధికారులు, ఏ.పి.ఎం., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 మే సూర్య మేజర్ న్యూస్**

జూన్ 9వ తేదీన జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వసుంధర డిగ్రీ, జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనరసింహంతో కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9వ తేదీన జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష కొరకు స్ట్రాంగ్ రూమ్ నుండి ప్రశ్నాపత్రాలను పోలీసు శాఖ బందోబస్తు మధ్య పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 13 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణ జరుగుతుందని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఒక వైద్య బృందాన్ని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో అధికారులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ

# సీసీ టీవీలు ప్రారంభం

**కాసిపేట,మే 29,సూర్య మేజర్ న్యూస్**

కమ్యూనిటీ సీసీ టీవీలను మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు ప్రారంభించారు. కాసిపేట మండలంలోని దేవాపూర్ లో ఆరు సీసీ టీవీలను బుధవారం ప్రారంభించారు. అనంతరం సీసీ టీవీల ప్రాముఖ్యత తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



**గుడిహత్నూర్,మే29 మేజర్ సూర్య న్యూస్**

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని గుడిహత్నూర్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ ఎంఎఓ రేవతి హెచ్చరించారు జిల్లా పోలీస్ మరియు వ్యవసాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో లోని విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ పోలీస్ అధికారులు సంయుక్తంగా బుధవారం తనిఖీలు చేశారు దుకాణాలలో విత్తన నిలువలు వాటి నాణ్యతను పరిశీలించారు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు.

# వంగిన చెట్టు కొమ్మలు

**- ప్రయాణికులకు ఇబ్బంది**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో నీ రోడ్డు పై ఎల్లపూర్ గ్రామం నుండి కడెం ప్రధాన రహదారి వైపు వస్తున్న దారిలో రోడ్డు కు ఒక వైపు నాటిన చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మరాయి. అటుగా వచ్చి వెళ్ళే వారికి ఆ చెట్టు కొమ్మలు తాకుతున్నాయి అని అంటున్నారు ప్రయాణీకులు. ప్రయాణీకుల సౌకర్యార్థం గ్రామ ప్రత్యేక అధికారి, మాజి సర్పంచ్, గ్రామ నాయకులు, అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు పొడిగింపు

**కాసిపేట,మే 29 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికై మే 31 వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడగించినట్లు ప్రిన్సిపల్ అందే నాగమల్లయ్య తెలిపారు. దరఖాస్తులకై tsmodelschools.com వెబ్ సైట్ ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని , మొదటి సంవ్సరంలో ఎంపీసీ, బైపిసి,



సిఈసి గ్రూపులలో 40 సీట్ల చొప్పున అందుబాటులో ఉన్నాయని, పదో తరగతిలో పొందిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయించబడుతుందని, ఎస్సీ 15%,ఎస్టీ 10%, బీసీ 29% బిసి-డికి 3%, ఈడబ్ల్యూఎస్ 10%, ఒసికి 36% కేటాయిస్తున్నట్లు తెలిపారు.



### జూన్ 3 నుండి 11 వరకు జిల్లాలో బడిబాట

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిది ,29 ,మే సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్ లోని



సమావేశ మందిరంలో బడిబాట కార్యక్రమం విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు, సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరివేణు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం జిల్లాలో జూన్ 03 నుండి 11 వరకు చేపట్టాలన్నారు. బడిబయట ఉన్న విద్యార్థులు, బడిమానేసిన విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించేవిధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాలలో పట్టణాలలో బడిబాట ర్యాలీలు నిర్వహించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. త్రాగునీరు, విద్యుదీకరణ, టాయిలెట్లు, పాఠశాల గదుల మరమ్మతులు వంటి పనులు చేపట్టి పాఠశాల పున:ప్రారంభమయ్యే వరకు సిద్ధంగా ఉంచుతామన్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు గడువులోగా అందిస్తామన్నారు. వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల్లో గత సంవత్సరం గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి చేర్పించాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని

## జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 మే సూర్య మేజర్ న్యూస్**

జూన్ 02న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్



వెంకటేశ్ ధోత్రే అన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జూన్ 02న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ నిర్వహణపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశానికి అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణులతో, ఆసిఫాబాద్ రాజస్వమండలాధికారి లోకేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం 9 గంటలలోగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయాలని తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొనాలని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే అధికారులకు, అతిథులకు, విద్యార్థులకు త్రాగునీరు, అల్పాహారం అందించాలని కలెక్టరేట్ ఏవోని ఆదేశించారు. వేదిక అలంకరణ, షామియానాలు, ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి రఫతుల్లా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### నిర్దేశిత గడువులోగా విద్యార్థుల

## ఏకరూప దుస్తులు అందించాలీ

### - అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 మే సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ పనులు 5లోగా పూర్తిచేయాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు కాలేజ్ నగర్ మండలం నజురుల్ నగర్ లోని విద్యార్థుల తీగ రూప దుస్తులను పుట్టేందుకు ఏర్పాటు చేసిన మహిళా శక్తి కోర్టు కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేంద్ర తో కలిసి అదనపు కలెక్టర్ వారి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నూతన విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభం అవుతుండడంతో జూన్ 5లోగా విద్యార్థులకు అందించే కేక విభజిస్తులను జాతకం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో 78 కుటుంబాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వారికి ఈ అవకాశం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం



జరిగిందని తెలిపారు తద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు కొట్టు కేంద్రాలలో కొనసాగుతున్న ఏకరూప దుస్తుల తయారీ పురోగతిపై అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని ప్రతికూట్టు కేంద్రంలో 10 నుండి 20 మంది మహిళలు దుస్తులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రోజువారి లక్ష్యాలను సాధించే విధంగా సమన్యాయంతో పనిచేయాలని తెలిపారు నిర్దేశిత గడువులోగా



ఏకరూప దుస్తులు అందించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని దుస్తుల తయారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యశోద సహాయ ప్రాజెక్టు మేనేజర్ భూమక్క గ్రామ సమైక్య ప్రతినిధులు పలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐమాస్ట్ లైటుకు మరమ్మత్తులు

**నిర్మల్ ,మే 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ఈద్గాం చౌరస్తాలోని హైమాస్ట్ స్తంభానికి ఉన్న ఎల్ఈడి లైట్లను గతంలో అధికారులు ఏర్పాటు చేయగా ఇవి సగం వెలుగుతూ సగం అంధకారంలో ఉన్నాయి. చీకటిగా ఉండడంతో వాహనాచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు, వాహనదారుల ఫిర్యాదు మేరకు బుధవారం మున్సిపల్ అధికారులు మరమత్తులు చేశారు.

### ఇంకా వెలుగులోకి రానివి ఇలాంటి ఎన్నో మరెన్నో

ఉదాహరణకు రోడ్డు రవాణా వ్యవస్థ, మున్సిపల్ పరిధిలో జరగాల్సిన మురికి కాలువల నిర్వహణ వాటికి మరమ్మత్తులు, పరిసరాలశుభ్రత, గత సంవత్సరము వర్షాకాలం మనం చూసిన అనుభవించిన ఇబ్బందులు వర్ణనాతీతం ఇళ్లలోకి చేరిన వర్షపునీరు దానితో మురికి నీరు ఇలాంటివే కాకుండా మున్సిపల్ చెత్త సేకరించే వాహనాలు వెళ్ళక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలానీలు ఎన్నో ఉన్నాయి ఇప్పటికైనా మేల్కొని యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి ప్రజలను ఇబ్బందులబారినుండి కాపాడుతారని ప్రజలభావన.



## వ్యాపారులు విత్తన చట్టాలకు లోబడి విక్రయాలు చేయాలి

### - నకిలీ విత్తనాల గురించి అవగాహన




**పెంబి, మే 29, సూర్య మేజర్ న్యూస్:**

విత్తన వ్యాపారులు తప్పనిసరిగా విత్తన చట్టాలను అమలు పరచాలని నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మండల పరిధిలోని విత్తన వ్యాపారులకు సూచించారు. బుధవారం రోజున ఖానాపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తో కలిసి శెట్పల్లిలో నకిలీ విత్తనాల గురించి రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆనంతరం మండల పరిధిలోని విత్తన షాపులను తనిఖీ చేశారు. స్థానిక రైతు వేదికలో విత్తన వ్యాపారులతో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి విత్తన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన వ్యాపారస్తులందరూ విత్తన చట్టాలకు లోబడే విత్తనాల విక్రయాలు నిర్వహించాలని, కొనుగోలుదారులందరికీ తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సిన బాధ్యత విత్తన వ్యాపారులపై ఉంటుందని సూచించారు. మండల పరిధిలో రైతులకు సరిపడా సంఖ్యలో పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. విత్తనాల కృత్రిమ కొరతను నిరోధించడంలో భాగంగా పెంబి మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం విత్తన డీలర్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్నట్టుసూచించారు. అలాగే జిల్లాలోకి నకిలీ విత్తనాలు ప్రవేశించకుండా పోలీసు మరియు వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజ్ కుమార్, గంగాజల మరియు మండల పరిధిలోని విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల,మే29, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నకిలీ విత్తనాల తయారీ, రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బి.టి. పత్తి విత్తనాలతో పాటు బోల్ గార్డ్-1, 2 రకాలను చట్టబద్ధంగా ఉపయోగించడం జరుగుతుందని, బోల్గార్డ్-3రకాన్ని నిషేధించడం జరిగిందని,వీటిని ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విత్తనంలో మానవులకు ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్) ఉత్పన్నం కావడంతే కాకుండా ప్రకృతి కాలుష్యం జరుగుతుందని, వృక్షజాలంపై ప్రభావం పడి భూసారం క్షీణించి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. విత్తన చట్టం / పర్యావరణ చట్టం 1955 సెక్షన్ 3 ప్రకారం ఈ రకమైన విత్తనాలను నిషేధించడం జరిగిందని, రైతులు నకిలీ, పర్యావరణానికి, మానవాళికి హాని కలిగించే విత్తనాలు,ఎరువులను వినియోగించకుండా మండల స్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో సాగుకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి షాపులో స్టాక్ నిల్వలు, ధరలతో కూడిన పట్టిక ప్రదర్శించాలని తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు షాపులకు సరఫరా చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు,ఎరువుల పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు టాస్కోర్స్ బృందాలు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నకిలీ, నిషేధిత విత్తనాల నిల్వ, పంపిణీ కేంద్రాలను గుర్తించి స్వాధీన పర్చుకోవాలని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. విత్తనాల రవాణా, ఉత్పత్తిని నియంత్రించడంలో పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతర్రాష్ట్ర, అంతర్జిల్లా చెకోపోస్టుల వద్ద స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అనుసరించాలని తెలిపారు. ఉత్పత్తి, రవాణాను నియంత్రించగలిగితే నకిలీ విత్తనాలు అందుబాటులో ఉండవని, నకిలీ విత్తన వ్యాపారులు వాటిని కొనుగోలు చేసేలా రైతులను మభ్యపెట్టకుండా చర్యలు తీసుకోవాలని,నకిలీ విత్తన విక్రయదారుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విత్తన రవాణా ప్రక్రియను తెలుసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం గడిచిన 4 నెలల కాలంలో ఇప్పటి వరకు 4 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ నెల 28న16 లక్షల రూపాయల విలువైన 550 కిలోగ్రాముల నకిలీ విత్తనాలను గుర్తించి స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. 2016 నుండి ఇప్పటి వరకు 166 కేసులు నమోదు చేయడం జరిగిందని, నకిలీ విత్తనాల నియంత్రణపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,29 మే, సూర్య మేజర్ న్యూస్ :**

మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల డి.సి.పి. అశోక్ కుమార్తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, ఆబ్కారీ - మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులు కె.సునీల్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, కేంద్ర పన్ను శాఖ అధికారి శ్రావణ్ కుమార్, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఇతర అధికారులతో కలిసి మత్తు పదార్థాలు / మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం పూర్తి స్థాయిలో నిరోధించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమవుతాయని, విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, అసాధారణ ప్రవర్తన కలిగిన విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించడానికి వసతిగృహాలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను డ్రగ్స్ (మద్యం, గంజాయి, సిగరెట్లు ఇతరత్రా) ప్రభావితం చేసే ప్రక్రియను గుర్తించి సమచారాన్ని సేకరించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ సంబంధిత విషయాలపై చికిత్స కోసం వచ్చిన వ్యక్తులను గుర్తించి, ఆ వ్యక్తి నుండి పూర్తి సమాచారాన్ని పొందేందుకు ఆరోగ్య శాఖ ముఖ్య పాత్ర పోషించాలని, పునరావాస కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. ఆబ్కారీ- మద్యనిషేధ, ఆదాయ పన్ను శాఖలు సమన్వయంతో చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని, డ్రగ్స్ హాట్స్పాట్లను గుర్తించి తనిఖీలు చేపట్టి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సి.డి.పి.ఓ.లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా మండల స్థాయి అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా పోలీసు శాఖ పని చేస్తుందని, ఇప్పటి వరకు 22 కేసులు నమోదు చేయడం జరిగిందని, ప్రధానంగా డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్కోర్స్ బృందాల ద్వారా చెక్పోస్ట వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని షీ టీమ్లకు కేటాయించడం జరిగిందని, 2024 సంవత్సరంలో గడిచిన 4 నెలల కాలంలో 14 కిలోల గంజాయిని సీజ్ చేశామని, బెల్లంపల్లిలోని ఓ ప్రాంతంలో 10 నుంచి 15 గంజాయి మొక్కలు ఉ న్నట్లు గుర్తించి, సీజ్ చేయడం జరిగిందని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని, పట్టణ ప్రాంతాలు, కాలనీలు, పాఠశాలలు, హొటళ్ళు, విక్రయ ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య-ఆరోగ్యశాఖ జిల్లా సర్వేయలెన్స్ అధికారి డా. ఫయాజాఖాన్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో

# బ్రహ్మోత్సవ వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి ,మే 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం కాల్వ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు యజ్ఞచార్యులు చక్రపాణి నరసింహమూర్తి ఆధ్వర్యంలో కన్నుల పండుగ కొనసాగుతున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున నాగవెల్లి,భూత బలి, ఉద్యాసనబలి కార్యక్రమాలు చేపట్టారు. రాంచందర్ మాస్టర్ భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



### జూన్ 3 నుంచి బడిబాట కార్యక్రమం : డీఈవో

**నిర్మల్ ,మే 29, సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు జూన్ 3 నుంచి 11 వరకు నిర్మల్ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతిరోజు రాష్ట్ర విద్యాశాఖ అమలు చేసిన ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జూన్ 12 న పాఠశాలలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

### ఈ నెల 31 వరకు జొన్న కొనుగోళ్లు

**నిర్మల్ ప్రతినిధి,మే 29,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘాల ద్వారా జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ఈనెల 31 వరకు మాత్రమే జొన్న కొనుగోళ్లు జరుగుతాయని బుధవారం మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల రైతులు ఈ నెల 31 వరకు కొనుగోలు కేంద్రాలకు తేమ శాతం 14 ఉండేలా ఆరబెట్టి శుభ్రపరిచిన జొన్నలు తీసుకురావాలని సూచించారు.



# కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ,29మే, సూర్య మేజర్‌న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా జూన్ 4వ తేదీన జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ కొరకు జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం హాజీపూర్ మండలం ముల్కల్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 003-బెల్లంపల్లి (ఎస్.సి) శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్, డి.సి.పి. అశోక్ కుమార్, జిల్లా అదనపు





కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004 -మంచిర్యాల శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ.,ఆర్&ఆర్),002-చెన్నూర్ (ఎస్.సి.)శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి ఈ నెల 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004- మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు జూన్ 4న ఓట్ల ఎక్కింపు జరుగుతుందని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు ఇతరత్రా పూర్తి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితులలో ప్రజా రక్షణకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల ,29మే, సూర్య మేజర్‌న్యూస్ :**

రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజల ప్రాణ రక్షణ కొరకు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డి.సి.పి. కార్యాలయానికి చేరుకున్న రెస్క్యూ సామాగ్రిని రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్,డి.సి.పి.అశోక్ కుమార్,ఎ.సి.పి.ప్రకాష్తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ముందుగానే కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల ప్రాణ రక్షణ కొరకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, వరద పరిస్థితులలో ప్రజల సహాయార్థం ప్రత్యేక శిక్షణ పొందిన రక్షణ బృందాలను నియమించడం జరుగుతుందని తెలిపారు. వరద పరిస్థితులలో ప్రజల రక్షణకు ఉపయోగపడే 5 హెచ్.పి. మోటార్తో కూడిన 10 సీటర్ బోట్లు,10 లైఫ్బాయ్స్,50 సీ మాస్టర్ లైఫ్ జాకెట్స్, 5 మెడికల్ స్ట్రెచర్స్, 4 వుడ్ కటర్స్ పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల అభివృద్ధి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం

**మంచిర్యాల ప్రతినిధి,మే 29, సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలలను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం



ప్రారంభంలోగా పూర్తి చేసి పాఠశాలలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలల పనులు చేపట్టి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని, జూన్ 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న బడి బాట కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక అధికారుల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు మండల విద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పనుల పురోగతిపై వివరాలతో నివేదిక తీసుకోవడం జరుగుతుందని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంకులకు నోటీసులు అందజేత

**నిర్మల్ ,మే 29, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంక్, మెడికల్ షాప్ యజమానులు బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపల్ వాహనాలకు ఇవ్వవద్దని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ అన్నారు. బుధవారం పలు ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులకు ఆయన నోటీసులు అందజేశారు. వ్యాపార సముదాయాల నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. నిబంధనలు పాటించకుంటే 2000 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## నంది అవార్డు అందుకున్న నిర్మల్ చిన్నారి

**నిర్మల్,మే 29, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ శిఖరం థియేటర్స్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా నిర్మల్ కురన్నపేట్ కాలనీకి చెందిన హరిత మాజీ మంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. బుధవారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆమె ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. శిక్షకురాలు అంజలి రెడ్డితో పాటు పలువురు ఆమెను అభినందించారు.

